స్వరాష్ట్ర సాధనలో..

అలుపెరుగని పోరాటయోధుడు

- వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి
- నివాళులర్పించిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు
- సార్ ఆశయ సాధనకు పాటుపడాలని పలువురు వక్తలు పిలుపు



వికారాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్, ఆగస్టు 6: ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం ప్రొఫె సర్ జయశంకర్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ సమావేశహాలులో ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళుల అర్పిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయ శంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర ఎంతో ఉందని వికారాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ యు. రవీందర్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి అదేశాల మేరకం జిల్లా పోలీస్ కార్యాలయంలో జయశంకర్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలితరం, మలితరం తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ ఒకరు అని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో జోతిర్మణి, డీఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ డీవీపీ రాజు, ఆర్ఐ అం జద్ పాషా, డీపీవోలు, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పరిగి: ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషి చేశారని పరిగి ఎంపీడీవో కె.ప్రభాకర్‌రెడ్డి, జడ్పీహెచ్‌ఎస్ నెం.2 ప్రధానో పాధ్యాయుడు శంకర్ పేర్కొన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో, జడ్పీహెచ్‌ఎస్ నం.2 లో ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ భావజాలాన్ని ఊరూరా వ్యాప్తి



పరిగి: ఎంపీడీవో కార్యాలయంలో...



ధారూరు తహసీల్దార్ కార్యాలయంలో...

చేసేందుకు జయశంకర్ జీవితకాలమంతా కృషి చేశారన్నారు. ఆయన కన్న కలలు సాకారం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీలలో ప్రొఫెసర్ జయంతిని జరుపుకున్నారు.

వికారాబాద్: తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు తెలంగాణ ఉద్యమ కారులు కంకణ బద్ధులు కావాలని వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం (VDDF) అధ్యక్షులు కె.శ్రీనివాస్ అన్నారు. వీడీడీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వికారాబాద్ మునిసిపల్ కార్యాలయంలోని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, కమిషనర్ జాకీర్ అహ్మద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీడీడీఎఫ్‌ప్రతినిధులు నాసన్ పల్లి దేవదాస్, కె.మారుతీ, మానిక్ రెడ్డి, టీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి,సామాల కృష్ణా రెడ్డి,ప్రభాకర్, రాంచందర్, ఉద్యమకారులు మంచన్‌పల్లి సురేశ్, కేదర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్: మున్సిపల్‌తో పాటు మండల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్, కడా కార్యాలయాలతో పాటు ఆయా కార్యాలయాల్లో సిబ్బంది సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాండూర్ రూరల్: తాండూరు మండలం, రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో అచ్చం మనోహర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కులకచర్ల: కులకచర్ల మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిన్నయ్యచారి, రాఘవేంద్రచారి, సంఘం సభ్యులు వినోద్‌చారి, కృష్ణయ్యచారి, శ్రీనివాస్‌చారి, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్యగౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాలె కృష్ణయ్యగౌడ్, పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక

వికారాబాద్: ఎస్పీ కార్యాలయంలో...

అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చంద్రలింగం, బీజేపీ జిల్లా నాయకులు గాదె మహిపాల్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాములు, బీజేపీ యువమోర్చా నాయకులు ఆంజనేయులు, జేఏసీ నాయకులు గాంగ్యనాయక్, వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్: తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని బషీరాబాద్ ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. ప్రొఫె సర్ జయశంకర్ జయంతి సందర్భంగా పోలీస్ స్టేషన్ లో చిత్రపటం వద్ద నివా ళులు అర్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, పోలీస్ సిబ్బంది ఉన్నారు

ధారూరు: తెలంగాణ సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ ఎంతో కృషి చేశారని మండల తహసీల్దార్ షాజిదా బేగం, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది, నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

బొంరాస్‌పేట: తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఎంఆర్సీ, మండల కార్యాలయాల ఆవరణలో ఉన్న జయశంకర్ విగ్రహాలకు టీవీవీ నాయకులు రవీందర్ గౌడ్, చంద్రశేఖర్, విజయలక్ష్మి, లక్ష్మి, గోపాల్, అనిల్, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాధనలో జయశంకర్ కృషిని వారు కొనియాడారు.

మర్పల్లి: మండల కేంద్రంతో పాటు పట్లూర్, కోట్ మర్పల్లి, సిరిపురం తదితర గ్రామాల్లో మంగళవారం జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో డీఆర్డీవో శ్రీనివాస్, మండల అధికారులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజమల్లయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీడీడీఎఫ్ ప్రతినిధులు

తెలంగాణ కోసం తపించిన బుగ్గన్న యాదవ్



బుగ్గన్నయాదవ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

కులకచర్ల, ఆగస్టు 6 : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం కామ్రేడ్ బుగ్గన్న వర్ధంతిని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి హాజరై బుగ్గన్న యాదవ్ విగ్రహానికి నివాళులర్పించారు. బుగ్గన్న యాదవ్ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తపించిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలు చాలాగొప్పవని అన్నారు. ఈ సందర్భంగా ఆయనపై రాసిన పాటను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గన్నయాదవ్ సతీమణి సునందాయాదవ్, ఆయన తల్లి అనంతమ్మ బీఆర్ఎస్ పరిగి మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ హనుమంత్‌రెడ్డి, మండల రైతుబంధు కో ఆర్డినేటర్ పీరంపల్లి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ కనకం మొగులయ్య, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, న్యాయవాది బాలముకుందం, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజ నేయులు, నాయకులు ఆనందం, వెంకటయ్యగౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని అధిగమిస్తే మంచి ఫలితం



కిట్‌ను అందిస్తున్న అనుపమరెడ్డి, రామకృష్ణ మఠం, లయన్స్‌క్లబ్ సభ్యులు

కొడంగల్, ఆగస్టు 6: గర్భిణులుగా ఉన్న సమయంలో మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటే పండంటి బిడ్డను ప్రసవించే ఆస్కారం ఉంటుందని డాక్టర్ అనుపమరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో హైదరబాద్‌లోని రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో ఆర్య జనని ప్రోగ్రాం ద్వారా గర్భిణులతో పాటు ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ సమయంలో ధ్యానం, యోగా, శ్రావ్యమైన గానం వంటి వాటిని అలవాటు చేసుకుంటే మంచిదని అభిప్రాయపడ్డారు. మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ మాట్లాడుతూ తమ ప్రాంత మహిళలకు చైతన్య కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా. రవీంద్రయాదవ్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకుడు రవీందర్‌గౌడ్, తాండూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, రామకృష్ణ సేవా సమితి, కొడంగల్ లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యాధికారి రాంరెడ్డి, బాకారం చంద్రశేఖ్, గోపాల్, బస్వరాజ్, కృష్ణవేణి, అనంతలక్ష్మి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులు బీమా చేయించుకోవాలి

కార్మికులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీవో కరీమ్

కులకచర్ల, ఆగస్టు 6 : పారిశుధ్య కార్మికులందరూ బీమా చేయించుకోవాలని కులకచర్ల ఎంపీవో కరీమ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులు పోస్టల్ టాటా ద్వారా పదిక్షల బీమా చేయించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు తప్పని సరిగా పోస్టల్ శాఖలో బీమా చేయించుకోవాలని అన్నారు. చిరు ఉద్యోగులకు ఇలాంటి స్కీములు ఆసరగా నిలుస్తాయని తెలిపారు. మండలంలో ప్రతి పారిశుధ్య కార్మికుడు బీమా చేసుకునే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోశ్, టీఏ తిరుమలయ్య, ఎఫ్ఏ అనంతయ్య పాల్గొన్నారు.

పెద్దేముల్, ఆగస్టు6 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం వికారాబాద్‌లోని శ్రీ సాయి దంత వైద్య కళాశాల వైద్య బృందం ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించింది. చిన్న చిన్న సమస్యలున్న విద్యార్థులకు వైద్య శిబిరంలోనే చికిత్సను అందించి, మందులు ఇచ్చారు. పెద్ద సమస్యలున్న వారిని వికారాబాద్ దంత వైద్య దవాఖానాకు రావాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో వికారాబాద్ శ్రీ సాయి దంత వైద్యశాల అసోసియేట్ ప్రొఫెసర్, వైద్య శిబిరం క్యాంపు ఇన్‌చార్జి డాక్టర్ మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ...

కొడంగల్: గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చౌడాపూర్ మండల కేంద్రంలో ...

కొడంగల్, ఆగస్టు 6 : ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలే ఊపిరిగా బతికిన గద్దర్ సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం తాలుకా అధ్యక్షుడు రమేశ్‌బాబుతో పాటు వెంకట్రామారెడ్డి, మాసాని వెంకటయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

కులకచర్ల: ప్రజాగాయకుడు, ఉద్యమ నాయకుడు గద్దర్ వర్ధంతిని చౌడాపూర్ మండల కేంద్రంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గద్దర్ తన ఆట, పాట ద్వారా ప్రజాసమస్యలపై పోరాటం చేసిన గొప్ప ఉద్యమకారుడన్నారు. గద్దర్ ఆశయాలు చాలా గొప్పవని కొనియాడారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బి వెంకటేశ్, సలీమ్, శివకుమార్, శ్రీనివాస్, రామకృష్ణ, బందయ్య, గోపాల్, రమేశ్, శ్రవణ్, పాండు, మణికంత, యాదగిరి, నరేశ్, శ్రీను, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు అలవేలు, ఆశకార్యకర్తలు యాద మ్మ. జంగమ్మ, యాదమ్మ, ఏఎన్ఎం జ్యోతి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

చదువుతో పాటు ఆటలూ ముఖ్యం

విద్యార్థికి సర్టిఫికెట్‌ను అందిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ, ఎస్‌వో స్రవంతి

కొడంగల్, ఆగస్టు 6: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తిని చూపాలని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో నిర్వహించిన సమ్మర్ క్యాంపు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఉత్తమ స్థాయిని పొందితే ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, క్రీడా కోటలో ఉద్యోగాన్ని కూడా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో స్రవంతి ఎస్ఐ గోపాల్‌తో పాటు కరాటే మాస్టర్ కరీం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పాటించని వారికి నో టీసులు

తాండూరు రూరల్ : చెంగల్‌లో పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పెద్దేముల్ : మంబాపూర్‌లో...

తాండూరు రూరల్ ఆగస్టు 6 : ఇంటి చుట్టుపక్కల పారిశుధ్యం పాటించని వారికి నోటీసులు జారీ చేయాలని తాం దూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ అన్నారు. స్వచ్ఛ ధనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెంగోలు, పర్వతాపూర్, చింతామణి పట్టణాలను సందర్శించారు. చెం గోల్ గ్రామంలో మురికి కాలువలను రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రత లేని వారికి నోటీసులు జారీ చేయాలని గ్రామ కార్యదర్శి సంతోషను ఆదేశించారు. చింతామణి పట్టణంలోని పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కులకచర్ల: స్వచ్ఛదనం...పచ్చదనంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండా లని మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, తహసీల్దార్ మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం కులకచర్ల కస్తూర్బాగాంధీ పాఠ శాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్‌వో దేవి. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ మాధురి, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దేముల్: స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా గ్రామాల్లో ఐదు రోజుల పాటు నిరంతరం పారిశుధ్య పనులు చేయించాలని తాండూరు మైన్స్ ఏడీ, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మంబా పూర్, కందనెల్లి, చైతన్యనగర్ గ్రామాల్లో పర్యటించి పారిశుధ్య పనులు, వన నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, పశువుల నీటి తొట్టెలు, గ్రామ పంచాయతీల సరిహద్దులు ప్రారంభం, ముగింపు సూచిక బోర్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జర్నప్ప, ఎంపీవో రతన్ సింగ్, ఏపీవో నర్సింహులు, పంచాయతీ కార్యదర్శులు రమేశ్ కుమార్, సంజీవ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్ పాల్గొన్నారు.

బంట్వారం, కోట్ పల్లి: బంట్వారం, కోట్ పల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అధికారులు తాగునీటి సరఫరా పరిశీలించి నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలు చేశారు. గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు స్థలాలను ఇంకుడు గుంతల ఏర్పాటు తదితర కార్యక్రమాలను చేపట్టారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు కమల్‌రెడ్డి, అశోక్, ఎంపీడీవోలు రాములు, డానియల్, ఎంపీఓ నాగరాజు పాల్గొన్నారు.

బషీరాబాద్: పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బషీరాబాద్ ఎంపీడీవో గాలి యాదయ్య అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా బషీరాబాద్ – జీవన్గి రోడ్డు మార్గంలో మంగళవారం మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొ క్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో నే నర్సరీలను ఏర్పా టు చేసి మొక్కలు పెంచుతుందని పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలి పారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

బంట్వారం (కోట్‌పల్లి), ఆగస్టు 6 : తల్లిపాలే బిడ్డకు శ్రేష్ట మని ఐసీడీఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం కోట్పల్లి మండల కేంద్రంలో 3వ అంగ న్వాడి కేంద్రం లో తల్లిపాల వారోత్సవాలను నిర్వ హించారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు తాగించాలని చెప్పారు. ఈ పాలల్లో రోగ నిరోధక శక్తి ఉంటుందని వ్యాధులను తట్టుకునే శక్తి బిడ్డకు లభిస్తుందన్నారు. మలబద్ధకం జీర్ణ సమస్యలు రావని చెప్పారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE
I. The Notice is hereby given to General Public that our client is intending to purchase All that the Plot No 79, admeasuring 1200.00 Sq Yards in layout of Survey No.230 situated at **Manchirevula Village** & gram Panchayat, Rajendra Nagar, Mandal, Ranga Reddy District -State of Telangana. bounded by: North: Plot No. 76, South: Road, East: Road, West: Plot No. 80. Any person having or claiming any right, interest, claim, demand or benefit whatsoever in respect of the Schedule Property by way of sale, exchange, mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession, lease, license, tenancy, lispendens, lien, charge, maintenance, easement or under any Agreement or Power of Attorney whatsoever or otherwise howsoever, is hereby required to notify the same in writing with documentary proof thereof to the undersigned at the address as mentioned below, within Seven (7) days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand, right or interests whatsoever in or over the Schedule Property adverse to the aforesaid owner or the same has been waived for all intents and purposes and sale shall be completed.
Sd/- **PRAVEEN KUMAR JAIN** B.A, LL.M
Advocate
H. No: 14-1-18, Near Police Station
Mangalhat, Hyderabad-500006.
Cell: 9851609064

కొనసాగుతున్న సామాజిక తనిఖీ

మర్పల్లి, ఆగస్టు 6: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం అధికారులు 15 విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీవో శ్రీనివాస్ హాజర య్యారు. మండలానికి రూ.9 కోట్ల 99 లక్షల 932 లు ఖర్చు అయ్యాయని అందులో 50 శాతం నగదుకు ఆడిట్ చేస్తున్నట్లు తెలిపారు. 37 గ్రామాలకు 18 గ్రామాలు అయ్యాయని ఇంకా 19 గ్రామాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సరళ, అంబుడ్స్ మెన్ రాములు, ఎంపీడీఓ రాజ మల్లయ్య, ఏవీఎం భార్గవి ఎస్సార్సీ జీవన్, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962